నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

-విద్యుత్ డీఈ లక్ష్మీనారాయణ

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: జహీరాబాద్ 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల కారణంగా ఈ నెల 2వ తారీఖున డివిజన్ పరిధిలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ లక్ష్మీనారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు డివిజన్ పరిధిలోని రంజోల్, పస్తాపూర్, అల్గోల్, దిగ్వాల్, వెంకటాపూర్, సజ్జాపూర్, మాచనూర్, ఝరాసంగం, ఎల్గోయి, జీర్లపల్లి, చీలపల్లి, రాయికోడ్, కర్చల్, మహబత్‌పూర్, సింగితం, న్యాల్‌కల్, హద్నూర్, దప్పూర్, చాల్కి, మెటల్‌కుంట, మామిడ్గి, మిర్జాపూర్ సత్వార్, ధనసిరి, బూచినెల్లి, చిన్న హైద్రాబాద్, మల్చల్మ సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాలని వినతి చేశారు.

రేపటి నుంచి ఓటర్ల చైతన్య కార్యక్రమాలు

-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఈ నెల 3వ తారీఖు నుంచి 30వ తేదీ వరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీప్ క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఓటరు తన ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, డిపిఓలు, ఏఈఆర్‌వోలు బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లు, ప్రభుత్వ శాఖల అధికారులు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 3న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ఓటరు చైతన్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ఆయా గ్రామాల ఓటరు జాబితాను బిఎల్‌ఓలు ప్రదర్శిస్తారన్నారు. 4న పారిశ్రామిక ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 6, 20, 21, మే 4, 5 తేదీలలో పట్టణ ప్రాంతాలలో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, గెటెడ్ కమ్యూనిటీలలో ఆయా ప్రాంతాల బిఎల్‌ఓలు మున్సిపల్ కమిషనర్లు కలిసి అవేర్నెస్ గెటెడ్ కమ్యూనిటీలలో ఆయా ప్రాంతాల బిఎల్‌ఓలు మున్సిపల్ కమిషనర్లు కలిసి ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు పోలింగ్ తేదీని పోలింగన స్టేషన్‌ల ఎక్కడెక్కడ ఉన్నాయో ఓటర్లందరికి తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. స్వీప్ 2024 కార్యక్రమంలో భాగంగా 18సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, స్వీప్ నోడల్ అధికారి జగదీశ్‌రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎంపిడిఓ అప్జలొద్దీన్

ఎర్రవల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఓ అప్జలొద్దీన్

మర్కుక్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని ఎంపిడిఓ అప్జలొద్దీన్ అన్నారు. మండల పరిధిలోని ఎర్రవల్లిలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపిడిఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యాసంగి సీజన్‌లో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. వరి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,203 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే 15 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగేందర్‌రెడ్డి, ఐకెపి ఎపిఎం కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి వికాస్‌రెడ్డి, ఐకెపి సిసి కవిత, విఏఓ బాలమణి, మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత, రైతు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

వెల్దుర్తి, ఏప్రిల్1 ప్రభాతవార్త: ప్రేమ విఫలమై ప్రేమించిన అమ్మాయికి మరొకరితో నిశ్చితార్థం కావడంతో అమ్మాయి తనకు దక్కడం లేదని మానసిక క్షోభకు గురై యువకుడు తన స్వంత కోళ్ల ఫారంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటుసుకోగా సోమవారం వెలుగులోకి వచ్చింది. కుటుంబీకులు, పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలోని దామరాంచ గ్రామానికి చెందిన దోమల పుండరీకం, పుష్పల రెండవ కుమారుడైర దోమల రవి (23) ఇంటి వద్ద ఉండి కోళ్ల ఫారం, పొలం పనులు చూసుకుంటూ ఉండేవాడు. ఆదివారం ఎప్పటిలాగే టిఫిన్ తీసుకొని కోళ్లఫారానికి వెళ్లాడని, కాగా మధ్యాహ్నం పుండరీకం, భార్య పుషతో కలిసి కోళ్ల ఫారానికి వెళ్లి చూడగా రవి కోళ్లఫారంలో కోళ్లకు దానా వేస్తున్నాడని అన్నారు. కాగా వీరు వేరే గ్రామానికి వెళ్లి తిరిగి సాయంత్రం 5 గంటలకు కోళ్ల ఫారం వద్దకు రాగా రవి తాడుతో కోళ్లఫారంలో ఉరి వేసుకొని వేలాడుతూ చనిపోయి ఉన్నాడని, వెంటనే చుట్టుప్రక్కల వారికి తెలుపగా అతడిని తూప్రాన్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారన్నారు. రవి ఒక అమ్మాయిని ప్రేమించాడని, ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో నిశ్చితార్థం కావడంతో మానసిక క్షోభకు గురై ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. ఈ విషయమై పోలీసులకు తెలుపడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు లాభాలు గడించవచ్చు : డిఏఓ శివప్రసాద్

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను సాగుచేసి లాభాలు పొందవచ్చని సిద్దిపేట జిల్లా వ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో రైతు గడ్డం మధు సాగుచేస్తున్న ఆయిల్‌ఫామ్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆయిల్‌ఫామ్ సాగు చేసినట్లయితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చని, తక్కువ కూలీలతో పంటను సాగు చేయవచ్చని అన్నారు. అనంతరం రైతు మధుకు పలు సూచనలు ఇచ్చారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా ఉన్నాయని, 2 నుండి 4 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడం వల్ల ఆయిల్‌ఫామ్ మొక్క 300 నుంచి 350 లీటర్ల నీటిని తీసుకుంటుందని, నాటిని సరఫరా చేసేటప్పుడు డ్రిప్ పైపులను శుభ్రం చేసుకొని నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూసుకోవాలన్నారు. ఆయిల్‌ఫామ్ మొక్కల వద్ద పొడిగా ఉన్నట్లయితే ఎలుకలు ఎక్కువగా వచ్చి నష్టపరుస్తాయని, ఆయిల్‌ఫామ్ మొక్కలకు బెట్ట పరిస్థితులు వచ్చినట్లయితే తర్వాత మగ గెలలు అధికంగా వస్తాయని, దీనివల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని, రైతులు బెట్ట పరిస్థితి రాకుండా చూసుకోవాలన్నారు. ఆయిల్‌ఫామ్ పంట యొక్క పచ్చటి ఆకులను కత్తిరించకూడదని, అలా చేసినట్లయితే మొక్క ఎదగకుండా దిగుబడులు తగ్గుతాయన్నారు. మండలంలోని ఎక్కువ మంది రైతులు ఆయిల్‌ఫామ్ సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. అదేవిధంగా వరి పంటలో ప్రస్తుతం మెడ విరుపు తెగులు వస్తుందని, దాని నివారణకు ట్రై సైక్లోజోల్ 70 శాతం డబ్ల్యూపి మందును ఎకరానికి 120 గ్రాములు లేదా ప్రొఫికొనజోల్ 25 శాతం ఇసి మందును ఎకరానికి 200 నుంచి 250 గ్రాములు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్, వ్యవసాయ విస్తరణాధికారి కృష్ణమూర్తి, రైతులు కనకయ్య, రాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ పంట సాగుపై సూచనలు ఇస్తున్న డిఏఓ శివప్రసాద్

గుట్టు చప్పుడు కాకుండా కాలుష్య వ్యర్థ జలాల విడుదల

గుమ్మడిదల, ఏప్రిల్1 ప్రభాతవార్త: గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామిక వాడలోని వీరభద్రనగర్ కాలనీలోని హెచ్‌పీ పెట్రోల్ పంపు ప్రక్కన దక్కన్ పరిశ్రమ ఎదురుగా మురికి కాలువ సాకుతో యథేచ్ఛగా కాలుష్య వ్యర్థ జల్లాలను విడుదల చేస్తున్నారు. ఇదే అదునుగా భావించి మురికి కాలువకు ఆనుకొని ఉన్న పరిశ్రమలు గుట్టు చప్పుడు కాకుండా పారిశ్రామిక వ్యర్థ జలాలను మురికి నీటితో కలుపుతున్నారు. ఈ వ్యర్థ జలాలో జాతీయ రహదారి ప్రక్కన గల కాలువ ద్వారా క్రింది పొలాలతో అలాగే చెరువులోకి వెళ్లి కలవడం జరుగుతుంది. పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించుకున్నా ఫలితం లేదని ఓ పరిశ్రమ ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీలో నివసించే ప్రజలకు మురుగు కాలువ మాటున ప్రవహించే వ్యర్థ జలాల వల్ల అనారోగ్యానికి గురవుతున్నారు. భూగర్భ జలాలు కలిషితమై చర్మ వ్యాధులు రావడం, స్త్రీలకు గర్భకోశ వ్యాధులు, అబార్షన్లు కావడం, పుట్టబోయే బిడ్డలు నీలి రంగులో పట్టడం, బలహీనంగా పుట్టడం వంటివి జరుగుతున్నాయి. డక్కన్ పరిశ్రమకు వెళ్లే దారిలో పూర్తిగా కాలుష్య వ్యర్థాలతో నిండి ఏరులై పారుతోంది. పశుపక్షాదులకు సైతం ప్రాణాంతకంగా మారింది. చుట్టుప్రక్కల నివసించే ప్రజలకు ముక్కుపుటాలు అదిరేటట్లు భరించలేని దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పట్టించుకొని శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు.

తగిన చర్యలు తీసుకుంటాం...

బొంతపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో ఉమాదేవి గ్రామస్థుల ఫిర్యాదు మేరకు బొంతపల్లి గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల ఎంపీడీవో ఉమాదేవి, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి వ్యర్థ జలాలు పారుతున్న మురికి నాటి కాలువను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురికి కాలువలో కంపెనీలు విడుదల చేస్తున్న పారిశ్రామిక వ్యర్థ జల్లాపై తగు చర్యల నిమిత్తం పై అధికారులకు ఫిర్యాదు చేసి రైతులకు, స్థానిక వాసులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడతామని తెలిపారు. మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

కుంట కాలువను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఉమాదేవి

రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మిగుల బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అదోగతి పాలు చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో విధ్వంసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి 120 రోజుల్లోనే ఆరు గ్యారంటీలకు గాను 5 గ్యారంటీలను అమలు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే 31 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. తను చైర్మన్‌గా ఉన్న తరుణంలోనే ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ ద్వార ఆర్థిక అభివృద్ధికి కృషి చేశామన్నారు. బిఆర్ఎస్ హయాంలో జహీరాబాద్ చక్కర కర్మాగారాన్ని చెరుకును తోలిన రైతులకు బకాయి డబ్బులు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇప్పించినట్లు గుర్తు చేశారు. నీమ్జ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గత బిఆర్ఎస్ తీసుకువచ్చిన ధరణి పోర్టల్ తెలంగాణ రైతుల పాలిట శాపంగా మారిందని మంత్రి రాజనర్సింహా దుయ్యబట్టారు. 317 జిలో తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులను తీవ్రంగా మనోవేదనకు గురి చేసిందని మండిపడ్డారు. జిఓ 46 ద్వార రాష్ట్రం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండాల్సి వచ్చిందన్నారు. వీరశైవ లింగాయత్‌లను బిసిలో చేర్పించింది మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే అని గుర్తు చేవారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, మదన్ మోహన్‌రావు, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగుల రవీందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి, కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాస్, ఎఫ్‌డిసి చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు,ఉజ్వల్‌రెడి, శ్రీనివాస్‌రెడ్డి,ఎంపి రాము లు, గుండంగారి తిరుపతిరెడ్డి,రామలింగారెడ్డి, హనుమంతరావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, కండెం నర్సింలు, మక్సూద్, తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను క్షుణంగా తెలుసుకోవాలి

-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : లోక్ సభ ఎన్నికల పోలింగ్ విధులను క్షుణంగా తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి మిక్కిలినేని మను చౌదరి లోక్ ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికలు, పోలింగ్ విధుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడానికి భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనే ప్రతి అధికారి క్షుణంగా తెలుసుకోవాలన్నారు. మాక్ పోలింగ్ మొదలుకొని పోలింగ్ ముగింపు వరకు ప్రతి పనిని ఎన్నికల మార్గదర్శకల ప్రకారం నిర్వహించి ధృవీకరించాలన్నారు. ఈవీఎంల రిప్లేస్మెంట్ ఈవీఎంల పనితీరు పిఓ, ఏపిఓ, ఓపిఓల ప్రత్యేక విధులు ఖచ్చితంగా తెలుసుకొని రూల్స్ ప్రకారం పని చేయాలని ప్రతి అధికారి డైరీ మెయింటైన్ చేయాలన్నారు. ఎన్నికల పోలింగ్ విధులకు సంబంధించి ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలను పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సదానందం, మాస్టర్ ట్రైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మను చౌదరి

అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనృసింహుని కళ్యాణం

-అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం

వర్గల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): వర్గల్ మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంపై వివిధ రకాల పూలతో అలంకరించిన పందిరిలో శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామిని అధిష్టింపజేసి వేదపండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య కళ్యాణం ఘనంగా జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి పరిసర ప్రాంతాలతో పాటు జంట నగరాల నుండి భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కూచారం నర్సింలుగౌడ్, మాజీ ఎంపిపి మోహన్, ఏఎంసి మాజీ చైర్మన్ ముత్యాలు, పల్లెల రవీందర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా హంస వాహనోత్సవ సేవ

నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ నాచగిరి లక్ష్మీనృసింహ్మస్వామి క్షేత్రంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని రాత్రి 9 గంటలకు హంస వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వారి మొక్కులు తీర్చుకున్నారు. కాగా మంగళవారం రోజూవారి కార్యక్రమాలతో పాటు స్వామివారిని గజ వాహనంపై ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపూర్ణ తెలిపారు.

నాచగిరిలో శ్రీ లక్ష్మీనృసింహ్మస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

స్వామివారి కళ్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

శ్రీ విద్యాధరి క్షేత్రంలో వైభవంగా మూలా నక్షత్ర విశేష పూజలు

లక్ష పుష్పార్చన చేస్తున్న వేద విద్యార్థులు

వర్గల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో సోమవారం మూలా నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మూల మహోత్సవానికి అంకురార్పణ చేశారు. అనంతరం అమ్మవారికి విశేష అభిషేకము, చండీ హోమము, ప్రత్యేక పూజలు, అలంకరణ, లక్ష పుష్పార్చన తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూల నక్షత్రం పురస్కరించుకొని భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

సీతారాం, సంగాయిపేట తండాలలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

-డీఈ కిషన్, ఎంపీడీవో లక్ష్మీనర్సింలు

మాట్లాడుతున్న డీఈ కిషన్, ఎంపీడీవో లక్ష్మీనర్సింలు

కొల్చారం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మండలంలోని సీతారాం తండా, సంగాయిపేట తండాల్లో నెలకొన్న నీటి ఎద్దడి నివారణ కోసం వ్యవసాయ బోరు బావులను అద్దెకు తీసుకొని నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుం టామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్, కొల్చారం ఎంపీడీవో లక్ష్మీనర్సింలు అన్నారు. సోమవారం మండలంలోని సీతారాం తండా, సంగాయిపేట తండాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కిషన్, ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు పర్యటిం చారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కారణంగా తండాల్లో నిటి సమస్య వచ్చిందని అన్నారు. వ్యవసాయ బోరు బావులను అద్దెకు తీసుకొని వాటర్ ట్యాంక్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. రెండు మూడు రోజుల్లో నీటి సమస్య నివారణ కోసం చర్యలు చేపడతామని డీఈ కిషన్, ఎంపీడీవో లక్ష్మీ నర్సింలు తెలిపారు.

ట్రాఫిక్ పోలీసులు మానవత దృక్పదంతో సహకరించాలి : తలసాని

ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

అడ్డగుట్ట, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహించు కోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. సోమవారం మోండా డివిజన్‌లోని పాలిక బజార్ ప్రాంతాలలో ట్రాఫిక్, లా అండ్, ఆర్డర్ పోలీసులతో కలిసి పర్యటించారు. అదే విధంగా చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాదచారులు, వాహన దారులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపైన పుట్‌పాత్ వ్యాపారాలు జరపకూడదని సూచించారు. బండి మెట్టు, పాలిక బజార్, ఓల్డ్ జైలు ఖానా ప్రాంతాల్లో 40 సంవత్సరాల నుంచి వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారి పట్ల మానవాత దృక్పదంతో పోలీసులు వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ ఆకులరూప, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అకుల హరిక్రిష్ణ, నాగులు, ఉత్తర మండలం ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్, ట్రాఫిక్ సిఐలు రాఘవేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : నివేదిత

5వ వార్డు ఖాకగూడలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న నివేదిత

కంటోన్మెంట్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలుఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తెచ్చి వీలైనంత త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు, బిఆర్ఎస్ నాయకురాలు నివేదిత తెలిపారు. సోమవారం 5వ వార్డు ఖాకగూడలో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మోండా డివిజన్‌లోని లోహియ నగర్‌లో ఎస్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చొల్లేటి రమేశ్, రేపాల వెంకటేశ్వర్లు, కిరణ్, పెంట శ్రీహరి, భాస్కర్ ముదిరాజ్, నాగేందర్ యాదవ్, మల్లేశ్, గోపాల్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

పనులను పరిశీలిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాత వార్త: గాంధీనగర్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ వివరించారు. సోమవారం డివిజన్ పరిధిలోని అరుంధతినగర్ బస్తీ సమస్యలను తెలుసుకునేందుకు బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్‌తో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదుమేరకు పెండింగ్‌లో ఉన్న షాబాద్‌ఫ్లోరింగ్ బండల ఏర్పాటు పనులను తిరిగి ప్రారంభించి వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ మహేష్‌ను ఆదేశించారు. నిరపయోగంగా ఉన్న ఖాళీస్థలంలో నిర్మించిన స్లాబ్‌ను కూల్చివేసి అదే ప్రాంతంలో ప్రజలకు ఉపయోగకరండా ఉండే విధంగా షెడ్డును నిర్మించాలని బస్తీ వాసుల కోరిక మేరకు త్వరలో షెడ్డు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్‌కు హామీ ఇచ్చారు. మరికొన్ని ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న పైప్‌లైన్ పనులు, షాబాద్ ఫ్లోరింగ్ ఏర్పాటు తదితర పనులను పూరినత చేస్తామన్నారు. కార్పొరేటర్ వెంట బిజెపి ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, ఆకుల సురేందర్, ఆనంద్‌రావు, ప్రశాంత్, సతీష్, అరుంధతినగర్ బస్తీ సంఘం అధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్‌యాదవ్, జి.డి.రాజు, శ్రీనివాస్‌గౌడ్, స్థానికులు రాజయ్య, స్వామిగౌడ్, భారతీరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి పీవీ

పీవీ కుమారుడు, పారిశ్రామికవేత్త పీవీ.ప్రభాకరరావు

కార్యక్రమంలో పాల్గొన్న పీవీ.ప్రభాకరరావు, తనుగుల జితేందర్‌రావు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న డాక్టర్ పీవీ.నరసింహారావు వ్యక్తి కాదు ఒక శక్తి అని ప్రముఖ పారిశ్రామిక వేత్త, పీవీ. కుమారుడు పి.వీ. ప్రభాకరరావు అన్నారు. చరిత్రను తిరగరాసిన మహావ్యక్తి అని అన్నారు. పీ.వీ.నరసింహారావుకు ప్రకటించిన భారతరత్న పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకోవడం గొప్పగా ఉందన్నారు. అవార్డు స్వీకరించిన అనంతరం నగరానికి వచ్చిన సందర్భంగా సోమవారం విద్యానగర్‌లో టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. పీవీ.ప్రభాకరరావు మాట్లాడుతూ ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ తనకు తాను దిశానిర్దేశం చేసుకుంటూ ఉన్నతస్థితికి చేరుకున్న భారతదేశ గర్వించదగ్గ వ్యక్తి పీవీ అని అన్నారు. తండ్రికి దక్కిన గౌరవ పురస్కారాన్ని తను అందుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. పీవీ తమకు జీవితంలో లక్ష్యాలను నిర్దేశించుకుని తల ఎత్తుకుని ముందుకు సాగాలని చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులంతా నేడు ఉన్నతంగా ఉన్నారంటే తమ బాల్యంలో పీవీ తమకు బోధించిన బోధనలే కారణమన్నారు. కార్యక్రమంలో టివైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు, పీవీ.ప్రభాకరరావు కుమార్తె, జర్నలిస్ట్ దివ్య, ఉమ్మడి మెదక్ జిల్లా టివైజెఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాటన్ గోదాంలో అగ్నిప్రమాదం

కాటన్ గోదాంలో ఎగిసి పడుతున్న మంటలు

అత్తాపూర్ ఏప్రిల్ 1, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ మండలంలోని కాటన్ గోదాంలో భారి ఎత్తున అగ్నిప్రమాదం జరిగిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేటోచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో భారీగా మంటలు ఎగిసిపడ్డడంతో స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారని ఫైర్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో అదుపులోకి తీసురావడం జరిగిందని గోదాంలో ఉన్న కాటన్లన్నిటిని జెసిపి, స్థానికులు సహాయంతో బయటికి తరలించామని దాదాపు మూడున్నర గంటల పాటు కష్టపడి మంటలను అదుపులోని తీసుకువచ్చమని తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల తనిఖీలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలను ముమ్మరం చేశారు. సోమవారం చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, చిక్కడపల్లి మెట్రోస్టేషన్ తదితర ప్రాంతాలను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య నేతృత్వంలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసిన తర్వాత పంపించివేస్తున్నారు. తనిఖీలలో ఎస్ఐలు నాగరాజు, కె.శశిపాల్‌రెడ్డి, పి.అభిలాష, ఎం.కోటేశ్వరరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

పేరుకు కిరాణా దుకాణం.. అమ్మేది గంజాయి

ఐటి కారిడార్‌లో గుప్పుమంటున్న గంజాయి వాసన

గచ్చిబౌలి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: జాతీయ, అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ సంస్థలతో అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే గచ్చిబౌలి ఐటి కారిడార్ ఉడతా సైబరాబాద్‌గా మారిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఐటి కారిడార్ పరిధిలో డ్రగ్స్, గంజాయి వాసన సందు సందుల్లో గుప్పుమంటుండడం ప్రమాద సంకేతాలను సూచిస్తుంది. ముఖ్యంగా గచ్చిబౌలి ఐటి కారిడార్ మద్యలో ఉన్న నానక్‌రాంగూడ గంజాయి వ్యాపార కేంద్రంగా మారింది. నానక్‌రాంగూడలో సందుసందులో గంజాయి విక్రయ కేంద్రాలు వెలుస్తుండడం ఆందోళన కలిగిస్తుంది. పైకి చిన్నచిన్న కిరాణా దుకాణాలు, టీ స్టాళ్ల ముసుగులో యదేచ్చగా గంజాయి విక్రయాలు చేపడుతున్నారు. నానక్‌రాంగూడలో కొన్ని కుటుంబాలు మొత్తం గంజాయి వ్యాపారంలోనే తలమునకలై ఉండడం ఈ ప్రాంతంలో గంజాయి వ్యాపారం ఏ స్థాయిలో కొనసాగుతుందో అర్థం అవుతుంది. గతకొన్ని రోజులుగా నానక్‌రాంగూడలో వరుసగా గంజాయి వి క్రేతలను పోలీసులు అరెస్టు చేస్తుండగా, తాజాగా కిరాణా దుకాణం ముసుగులో గంజాయి విక్రయిస్తున్న మహిళను ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని నానక్‌రాంగూడ లోథా బస్తీలో నివాసం ఉండే అనురాధాభాయి(39) స్థానికంగా ఓ కిరాణా దుకాణం నిర్వహిస్తుంది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం కిరాణా దుకాణంలో గంజాయి విక్రయించడం ప్రారంభించింది. దూల్‌పేట నుంచి గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి, చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఎక్కువ ధరకు స్థానికంగా విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలకు విక్రయించసాగింది. అనురాధా భాయి గంజాయి వ్యాపారంపై సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు కిరాణా దుకాణం మీద దాడి చేశారు. ఈ దాడిలో 20వేల రూపాయల విలువైన 300 గ్రాముల(39 ప్యాకెట్లు) గంజాయిని, 1200 నగదు, ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు అనురాధాభాయిని ఎస్ఓటీ పోలీసులు గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌పై దాడి హేయమైన చర్య

అల్వాల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: ఉప్పల్ ప్రెస్ క్లబ్‌పై బిజెపి నేతలు చేసిన దాడిని అల్వాల్ ప్రింట్ మీడియా కమిటి అధ్యక్షుడు మక్తాల రాములు ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భావ స్వేచ్ఛ ప్రకటనపై దాడిగా ఆయన అభివర్ణించడం జరిగింది. తమ భావాలను పంచుకునే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లోకి అక్రమంగా ప్రవేశించడంతో పాటుగా దళితులుపై దాడులు చేయడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నచ్చని వాటికి సంబందించి అంశాలుపై ఎదుటి వారితో చర్చించాలే తప్ప దాడులు చేయడం ఎమిటని ప్రశ్నించారు. మీడియా మొత్తంపై జరిగిన దాడిగా తాము భావిస్తున్నామని తెలిపారు. బిజెపి నేతలు ప్రెస్ క్లబ్‌కు చెందిన ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు.

అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నా లెఫ్టినెంట్ జనరల్

అల్వాల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: సికింద్రాబాద్‌లోని ఎంసిఇఎంఇ కమాండెంట్‌గా లెఫ్టినెంట్ జనరల్ నీరజ్ వర్షణే బాధ్యతలు స్వీకరించారు.ఇంతకు ముందు వరోదరా ఇఎంఇ స్కూల్ కమాండెంట్‌గా పని చేశారు. కార్గిల్ యుద్ధ సమయంలో విశేషమైన సేవలు అందించారు శ్రీనగర్‌లోని వర్క్‌షాప్‌కు కమాండెంట్ విధులు నిర్వహించారు. రాజస్తాన్ తదితర క్లిష్టమైన ప్రాంతాలులో పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్‌డిఎ తదితర అత్యన్నతమైన విభాగాలులో శిక్షణ పొందారు.

ఉప్పర్‌పల్లికి 94యు,72బి బస్సులు వేయాలి

రాజేంద్రనగర్ ఆర్టీసీ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉప్పర్‌పల్లి మహిళలు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : హైదర్‌గూడ ఉప్పర్‌పల్లి మీదుగా ఆర్టీసీ బస్సులను నడిపించాలని కోరుతూ ఉప్పర్‌పల్లి ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు సోమవారం రాజేంద్ర నగర్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రవి కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.కరోనాకు ముందు ఉప్పర్‌పల్లి మీదుగా రాజేంద్రనగర్ వరకు 94యు,92ఎం బస్సులు నడుస్తుండేవని,కరోనా తర్వాత ఈ నెంబర్లు గల ఆర్టీసీ బస్సులు ప్రధాన రహదారిలో మాత్రమే నడుస్తున్నాయని వారు డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.బస్సులు రానందున అనేక కష్టాలకు గురివుతూ హైదర్‌గూడ బస్టాప్ వరకు నడిచి వచ్చి బస్సులను ఎక్కి ప్రయాణం చేస్తున్నామని,అధికారులు స్పందించి పాత పద్ధతిలో యధావిదిగా ఉప్పర్‌పల్లికి 94యు,72బి బస్సులను నడిపించాలని మహిళలు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప్పర్‌పల్లికి చెందిన మహిళలు ఎ.సంధ్య,పుష్ప, ప్రమీల,రమాదేవి, వసంత, మంగ,మనోహర,సుగుణమ్మ, మహిళలు ఉన్నారు.

4న కాంగ్రెస్‌లో చేరనున్న ఉద్యమకారుడు కాంతారావు

హైదరాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త : తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, న్యాయస్థానాల ఉద్యోగుల సంఘం దక్షిణ భారత మాజీ అధ్యక్షుడు బాచరాజు కాంతారావు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. బర్కత్‌పుర నివాసి అయిన కాంతారావు ఈనెల 4న సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిన్‌రెడ్డి సారధ్యంలో చేరుతున్నారు. ఈ సందర్భంగా సోమ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలి దశ తెలం గాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపానని, మలి దశ ఉద్యమంలో మాజీ సిఎం కెసిఆర్‌తో కలిసి పనిచేశానని తెలిపారు. అనేక పోరాటాలలో భాగస్వామినయ్యానని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనతోపాటు బిఆర్ఎస్ నేతలు కాలేరు శ్రీనివాసరావు, ఎడ్ల నరేందర్‌రెడ్డిలు కూడా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

బేగంపేట ఏప్రిల్ 1,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందిన ట్రాఫిక్ హోంగార్డు కృష్ణయాదవ్ కుటుంబానికి ట్రాఫిక్ పోలీసులు బాసటగా నిలిచారు.గడచిన ఏడాది డిశంబరు 3వతేదీన కృష్ణయాదవ్ రోడ్డు ప్రమాదానికి గురై మరణించాడు.ఆయన మరణంతో ఆకుటుంబం ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతుంది.ఆయన భార్య ఇద్దరు కుమార్తెలను పోషించుకునేందుకు ఇబ్బందు లు పడుతున్న విషయం తెల్సుకున్న నార్త్‌జోన్ ట్రాఫిక్ సిబ్బంది రూ 2,50,000లు మొత్తాన్ని విరాళం అందించారు.ఈ మొత్తాన్ని సోమవారం ట్రాఫిక్ డీసీపీ ఎల్.సుబ్బరాయుడు సమక్షంలో కృష్ణ యాదవ్ సతీమణికి అందించారు.భవిష్యత్‌లో ఏ అవసరం వచ్చినా ఆ కుటుంబానికి తామంతా మద్దతుగా ఉంటామని ట్రాఫిక్ పోలీసులు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ రంగారావు,ఏసీపీ శంకరరాజు,ఇన్స్ పెక్టర్లు,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక రంగంలో రాణించాలి

విద్యార్థులకు అవార్డులను, ప్రసంశపత్రాలను అందజేస్తున్న నాగేంద్రప్రతాప్

సైఫాబాద్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: నేటి ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో విద్యార్థులు చదువుతోపాటు పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచుకోవాలని ప్రముఖ విద్యా వేత్త నాగేంద్రప్రతాప్ సూచించారు. పోటి ప్రపంచంలో రాణించాలంటే నిత్యం సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలన్నారు. సోమవారం రవీంద్రభారతిలో సిఎన్ఎఫ్ఎస్ ప్రథమ వార్షికోత్సవ సభ ఘనంగా జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న నాగేంద్రప్రతాప్ మాట్లాడుతూ ప్రసుత్తం విద్యార్థులు పరీక్షలంటే భయపడుతున్నారని, ఈ విధానాన్ని మార్చుకోవాలని, పరీక్షల సమయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన ప్రోత్సహాన్ని అందించాలని సూచించారు. సంస్థ నిర్వహించిన పోటీలలో ప్రతిభ కనబకనబరిచిన విద్యార్థులకు ఆయన అవార్డులను, ప్రసంశా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, రవి పంగళి తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహాకుంభాభిషేకం

బోరబండ శ్రీచక్రసహిత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో మహాకుంభాభిషేకం చేస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బోరబండలోని శ్రీచక్రసహిత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ధ్వజ స్థంభ యంత్ర ప్రతిష్ట సహిత మహాకుంభాభిషేక మహోత్సవంలో భాగంగా 5వరోజు సోమవారం ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.ఆలయ శిఖర సహిత స్థాపిత సర్వదేవతలకు భక్తులచే మహా కుంభాభిషేకం మహానీరాజన మంత్ర పుష్పములు ఆశీర్వచనములు పండిత సత్కారాలు నిర్వహించారు. ఈపూజ కార్యక్రమాలు శ్రీవిద్య మహావారాహి గీతం శ్రీవిద్య ఉపాసకులు వేదమూర్తులు బ్రహ్మశ్రీ వామన శర్మ గారిచే నిర్వహించబడింది. ఈవేడుకల్లో బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మగారి ప్రవచనాలు పిలిపిం చారు. ఈకార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ ముఖ్య సలహాదారులు కోటమృత్ కుమార్ గుప్త, సలహాదారులు సత్యవర్ధన్ గుప్త, ప్రధాన కార్యదర్శి ఆకుతోట విఠల్ గుప్త, ఉపాధ్యక్షులు మురారి శెట్టి కృష్ణమూర్తి గుప్త, కోశాధికారి దుద్దెలన్ల శంకరయ్య గుప్త, ట్రస్ట్ సభ్యులు తిపిరిశెట్టి క్రిష్ణమూర్తి గుప్త, పల్లె వెంకటేష్‌న గుప్త, బూర్గుల లక్ష్మణ్ గుప్త, నేతి వెంకటేష్ గుప్త, దాస ఆంజనేయులు గుప్త, కొమిరి శెట్టి పద్మ శ్రీనువాస్ గుప్త, సరాబు మాధవి శ్రీనువాస్ గుప్త, కాచం నర్సింహ గుప్త, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఊటుకూరి శ్రీనువాస్ గుప్త, నర్సింహ గుప్త, లక్ష్మీ నారాయణ గుప్త పాల్గొన్నారు.

భక్తి సాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం విశేషం

చిక్కడపల్లి, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: గత ఐదు దశాబ్దాలుగా భక్తిసాహిత్యాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ఎంతో గొప్పదని, ఇది కేవలం ప్రపంచ ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు ప్రొఫెసర్ ప్రదీప్ కుమార్‌కే సాధ్యమని ఉస్మానియా విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ఆచార్య చింతా గణేష్ అన్నారు. ఉస్మానియా వర్సిటీ భక్తి సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రం సహకారంతో తులసీ భవన్ స్వర్ణోత్సవ వేడుకలతో పాటు రంగస్థల దినోత్సవాన్ని కూడా శనివారం వైభవోపేతంగా జరిగాయి. ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆచార్య చింతా గణేష్ హాజరై ఉత్సవాలను ప్రారం భించి ప్రసంగించగా సభలో ఎస్‌బిఐ ఉస్మానియా విశ్వవిద్యాలయం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శివాంగికుమార్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సిటీ కళాశాల హిందీవిభాగం అధ్యక్షురాలు డాక్టర్ హెచ్‌కె.వందన విజయవంతంగా నిర్వహించగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలనుంచి వివిధ కళాశాలల నుంచి వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులు నాటక పోటీలలో పాల్గొని దాదాపు 60 మందికి పురస్కారాలను అందించి గౌరవించారు. కార్యక్రమంలో ప్రముఖ సభ్యులు డాక్టర్ వెంకటాచారి, జంగయ్యగౌడ్, భవానీఅశోక్, స్వరాజ్, ప్రొఫెసర్ ధారేశ్వరి, సంధ్య, డాక్టర్ భాగ్యవతి, డాక్టర్ అఫ్సర్ ఉన్నిసా బేగం, పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లిం సోదరులు

జివిఆర్ కరాటే అకాడమీలో ఇఫ్తార్ విందు

దుండిగల్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జివిఆర్ కరాటే అకాడమీలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈవిందులో ముస్లిం పూర్వవిద్యార్థులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పార్థనలు చేశారు. ఈసందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పండుగలు మతసామరస్యానికి ప్రతీకలు అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా తమ అకాడమీకి చెందిన పూర్వవిద్యార్థులతో పాటు ప్రస్తుత విద్యార్థులు శ్రేయోభిలాషులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రచార రథాలు ప్రారంభం

ప్రచార రథం ప్రారంభిస్తున్న డా.ఎస్.మల్లారెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్ర మోడీ గత పదేళ్ళ పాలన, అభివృద్ధిని చూసి పార్లమెంటు ఎన్నికల్లో 400స్థానాలను దాటడమే లక్ష్యంగా యావత్ భారత్‌లోని భాజపా శ్రేణులు పనిచేస్తున్నారు భాజపా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈటలకు అత్యధిక మెజార్టీని అందించడమే ధ్యేయంగా సమన్వయంతో పార్టీ శ్రేణులు పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రఘుపతి, కేశవ్ యాదవ్, బలరామ్, దుర్యోధనరావు, సతీష్, భీమరాజు, అంజయ్య, భానుగౌడ్, చందు, శ్యామ్‌కిరణ్ పాల్గొన్నారు.

రోడ్డు గుంతలను పూడ్చిన అధికారులు

అత్తాపూర్ ఏప్రిల్1, ప్రభాతవార్త : రాజేంద్రనగర్ మండల పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ యువకులు గత 10 రోజుల క్రితం జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్‌కు రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సోమవారం స్పందించిన అధికారులు బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ టెంపుల్ నుండి హనుమన్ చౌరస్తా వరకు ఉన్న గుంతలను డాంబర్‌తో పూడ్చివేత, ప్యాచ్ వర్క్ పనులు చేసి పూర్తి చేశారు.త్వరగా సమస్యను పరిష్క రించినందుకు స్థానిక యువకులు అధికారులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ,రాజేష్, శివ, మల్లేష్, రమేష్ రెడ్డి,ప్రవీణ్,సన్నీ,కోలపల్లి శ్రీనువాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చానల్ విలేకరి ఆత్మహత్య

బోరబండ పెద్దమ్మనగర్‌లో ఆత్మహత్య చేసుకున్న విలేకరి డేరంగుల రఘు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న ఓ చానల్ విలేకరి బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దమ్మనగర్‌లో డేరంగుల రఘు(47) సోమవారం మధ్యాహ్నం ఇంటి వద్ద భార్యతో గొడవ పడటంతో మనస్థాపం చెంది ఇంట్లోనే ఫ్యానుకు ఉరి వేసుకున్నాడు. వెంటనే కుటుంబ సభ్యులు అప్రమత్తమై దగ్గరలో ఉన్న ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే మృతిచెందినట్లు దృవీకరించారు. బోరబండ

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-ఏడిఏ బాబు నాయక్

రాయపోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రాయపోల్ ఏప్రిల్1 ప్రభాతవార్త

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫిసర్, ఏడిఏ బాబు నాయక్ రైతులకు సూచించారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు దళారులనునమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరపొందాలని సూచించారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏపిఎం దుర్గాప్రసాద్, ఆర్ఐ బానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

చెరువు శిఖం భూమి కబ్జాకు గురికాకుండా చూడాలి

-తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేత

తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కొహెడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలోని గుండ్లకుంట చెరువు శిఖం భూమిని కబ్జాకు గురికాకుండా కాపాడాలని కోరుతూ తాజా మాజీ సర్పంచ్ ముంజ మంజుల శ్రీనివాస్‌గౌడ్ సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి చెరువు శిఖం భూముల్లో జెసిబితో అక్రమంగా నూతన బావిని చేపడుతున్నారని వెంటనే విచారణ చేసి జెసిబిని సీజ్ చేయాలన్నారు. అక్రమానికి పాల్పడుతున్న వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు శిఖం భూమిని కబ్జాకు ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మానవ హక్కుల పరిరక్షణ నూతన కమిటీల నియామకం

నియామకం పత్రాలు అందజేస్తున్న దృశ్యం

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా మానవ హక్కుల పరిరక్షణ కమిటీ ప్రతినిధి, జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రాచకొండ కనకయ్యల అధ్యర్యంలో నూతన సభ్యుల నమోదు, కమిటీలను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ సిద్దిపేట రూరల్ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులుగా ఏరువా రాములు, నారాయణరావుపేట మండల కమిటీ ఉపాధ్యక్షులుగా బండారి స్వామి, చిన్నకోడూరు మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, కార్యదర్శిగా పెద్దెల్లి మల్లేశం, రామంచ గ్రామ కమిటీ సభ్యులుగా బాసంపల్లి కృష్ణమూర్తి, చిన్నకోడూరు మండల సంయుక్త కార్యదర్శిగా కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన మల్లేశంలను ఎన్నుకున్నట్లు వివరించారు.నూతనంగా ఎన్నుకున్న వారికి నియామకం పత్రాలు అందజేశారు. కమిటీలలో నూతనంగా నియామకమైన వారికి రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య అభినందనలు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలని ఎపిఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గౌరాయిపల్లిలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. త్వరలోనే మండల పరిధిలోని అయా గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అందించాలి

-దేవాలయ కమిటీ చైర్మన్ : లక్ష్మారెడ్డి

స్వామి వారికి విరాళం అందిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

మహబూబాద్ జిల్లా కేంద్రంలోని అదర్శనగర్‌కు చెందిన శాశ్వత నిత్య అన్నదాన పథకం రాజ పోషకులుగా దాసరి శేఖర్ రత్న ప్రశాంతి దంపతులు మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం రూ.50,116 విరాళం అందించారు. ఈ సందర్భంగా అలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో దేవాలయ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. దాతలే అలయ అభివృద్ధికి ముఖ్యమన్నారు. త్వరలోనే 120 రూముల ధర్మశాల నిర్మాణం, నాలుగు సులబ్ కాంప్లెక్స్‌ల పనులు ప్రారంభిస్తామన్నారు. ఒక సులబ్ కాంప్లెక్స్ రాజీవ్ రహదారి పాత కమాన్ పక్కన ఉన్న దేవాలయ స్థలంలో ఏర్పాటు చేయడానికి పరిశీలన చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ ధర్మకర్తలు అల్లం శ్రీనివాస్, ఏఈవో బుద్ధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొద్దుతిరుగుడు కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తే రైతుల పక్షాన ఆందోళనలు చేస్తాం

-బీఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :

రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, వంగ నాగిరెడ్డిలు అవేదన వ్యక్తం చేశారు. పొద్దుతిరుగుడు వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం మార్కెట్ యార్డులో చేపట్టిన నిరసనకు వారు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అరుతడి పంటలను వాణిజ్య పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించిందని అందుకే చాలా మంది రైతులు అటువైపు మొగ్గు చూపారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కోట ముగియడంతో సిద్దిపేట మార్కెట్ కమిటీలో పొద్దుతిరుగుడు కొనుగోలు నిలిచిపోచినట్లు తెలిపారు. మార్కెట్‌కు యార్డుకు తీసుకవచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో పడిగాపులు కాయాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ కోటా విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్

విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి

చేశారు. పొద్దుతిరుగుడు కొనుగోలు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన రైతుల పక్షాన అందోళనలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు దరిపల్లి శ్రీను. రైతులు తదితరులు పాల్గొన్నారు.

రఘునందన్‌రావు గెలుపు ఖాయం

తుజాల్‌పూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

నర్సాపూర్ రూరల్,ఏప్రిల్ 1,ప్రభాతవార్త:

మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో మాదవనేని రఘునందన్‌రావు గెలుపు ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు నర్సాపూర్ మండలం తుజాల్‌పూర్, తిరుమలాపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ పరిధి అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బిజెపికి ఓటేయాలని తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, తుజాల్‌పూర్ బూత్ అధ్యక్షులు కుమార్,తిరుమలాపూర్ బూత్ అధ్యక్షులు గణేష్,శక్తి కేంద్రం ఇంచార్జీ యాదగిరి, తిరుమలాపూర్ గ్రామ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, గ్రామ ఉపాధ్యక్షులు శేఖర్, బ్రహ్మణపల్లి బూత్ అధ్యక్షులు మహేష్,నాయకులు వెంకట్, శ్రీనివాస్,బీజెవైఎం నాయకులు అర్వింద్ వాల్దాస్ తదితరులున్నారు.

బిజెపి కార్యకర్తలకు అందుబాటులో ఉంటా

-బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్

అల్లాదుర్గం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిని కడుపులో పెట్టుకుని చూసుకుంటానని జహీరాబాద్ బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ అన్నారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లె తనను ఆశీర్వదించి పార్లమెంట్లు ఎక్కేల ఆశీర్వదించాని పార్టీ శ్రేణులకు వినతి చేశారు. కొత్తవారిని పార్టీలో చేరుకుంటే పాతవారు మదనపడాల్సిన అవసరం లేదని, పని తీరును బట్టి పార్టీలో ప్రోత్సాహం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, మండల పార్టీ అధ్యక్షులు జి యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు గౌడ్, సదానందం గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

కాంగ్రెస్ ఇఫార్ విందులో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్, నారాయణఖేడ్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, మదన్‌మోహన్‌రావు, మాజీ మంత్రి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఏనుగుల రవీందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తూర్పు నిర్మలజగ్గారెడ్డి, కామారెడ్డి డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాస్, ఎఫ్‌డిసి చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, నాయకులు, ఉజ్వల్‌రెడిన, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి రాములు, గుండంగారి తిరుపతిరెడ్డి, రామలింగారెడ్డి, హనుమంతరావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, కండెం నర్సింలు, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ ఐఐసి చైర్మన్‌ను సన్మానించిన పారిశ్రామిక వేత్తలు

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్‌గా నియమితులైన డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డిని సోమవారం పారిశ్రామిక వేత్తలు ఘనంగా సన్మానించారు. సోమవారం చైర్మన్‌గా నియమితులయ్యాక మొదటి మారు జహీరాబాద్‌కు నిర్మల జగ్గారెడ్డి రావడంతో పట్టణంలోని అల్లిపూర్ రూరల్ పారిశ్రామిక వాడలోని పారిశ్రామిక వేత్తలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ ఏపీఐఐసీ పరిశ్రమకు సంబంధించిన విషయాలను చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి దృష్టికి తీసుకుపోయారు. కార్యక్రమంలో పారిశ్రామిక వేత్తలు చంద్రకాంత్, గోడికే మహేందర్, సజ్జన్ అశోక్, బిజిగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా ఎస్‌పి

: ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి

సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న ముస్లిం సిబ్బంది సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పాల్గొని ముస్లిం సిబ్బందికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, డిఎస్‌పిలు సత్యయ్య గౌడ్, రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రామ్ మోహన్‌రెడ్డి, ముస్లిం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం..బిజెపి అభ్యర్థిని గెలిపించుకుందాం

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థి బిబి పాటిల్‌ను భారీ మెజార్టీతో పార్లమెంట్‌కు పంపేందుకు ప్రతి కార్యకర్త కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని బిసి బిజేపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం జిల్లా పార్టీ అధికార ప్రతినిధిగా బక్కయ్యగుప్త, సహాయ కోశాధికారిగా శ్రీనివాస్‌గుప్తాలను నియమించిన సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. కొత్తగా నియామకం అయిన నాయకులను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండలాల నాయకులు అరుణ కవలాస్, అనిత, పాటిల్, విశ్వనాథ్ ఆస్వమి, దుర్గయ్య, ఓంకార్ యాదవ్, వైద్యనాథ్, బంటు విశ్వనాథ్, దేశెట్టి, అప్పం శ్రవణ్, మల్లికార్జున్, రాఘవేందర్ నాయక్, నరేష్ పాటిల్, పూల సంతోష్, అర్చన సారద, మంజుల కవలాస్ పాల్గొన్నారు.

సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి-10లక్షల భీమా కల్పించాలి

-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

కంది, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

ఉపాధి హామి పథకంలో పని చేసే ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని, 10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించాలని, 2వందల పని దినాలు రోజు 8వందల రూపాయల కూలీ ఇవ్వాలని, గత 9 వారాల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని సంగారెడ్డి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు డిమాండ్ చేశారు. మండల కమిటి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి పనులను నర్సింలు పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఉపాధిలో అనేక మార్పులు చేస్తున్న కేంద్ర ప్రభుత్వంను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గద్దెదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రుక్కమ్మ, బి రమేష్, జయమ్మ, భాగయ్య, మైబు సాబ్, శ్రీశైలం, రాములు, బాలమణి, అనుసుజ, లక్ష్మి, విఠలమ్మ పాల్గొన్నారు.

నవోదయ ఎంపిక పరీక్ష ఫలితాల విడుదల

వర్గల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):

జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 9వ తరగతిలో ఉన్న పరిమిత ఖాళీల భర్తీకై ఫిబ్రవరి 10న జరిగిన ప్రవేశ ఎంపిక పరీక్షల ఫలితాలు ప్రకటించడం జరిగిందని విద్యాలయ ప్రిన్సిపాల్ డి.రాజేందర్ తెలిపారు. మొత్తం ఎనిమిది మంది విద్యార్థిని, విద్యార్థులతో కూడిన లిస్ట్ తమకు అందిందని తెలి పారు. ఎంపికైన అభ్యర్థులు సోమవారం నుండి జవహర్ నవోదయ విద్యాలయ వర్గల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లికేషన్ డైన్‌లోడ్ చేసుకొని వాటిని పూర్తిచేసి విద్యా లయంకు సబ్మిట్ చేయాల్సి వుంటుందని తెలిపారు. ఏప్రిల్ 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు అడ్మిషన్‌ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు తాము ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని పేర్కొన్నారు.

మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం

-గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

-మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):

రాబోయే ఎంపి ఎన్నికల్లో మెదక్ గడ్డమీద గులాబీ జెండా ఎగురవేసి మరోసారి ఉమ్మడి మెదక్ జిల్లా గులాబీ కంచుకోట అని నిరూపిద్దామని గజ్వేల్ ఏఎంసి మాజీ చైర్మన్ మాదా సు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేడు జరగబోయే గజ్వేల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని విజయవం తం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

తాండూరు టౌన్ ఏప్రిల్1,ప్రభాతవార్త : మతసామ్యరసానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్‌లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోద రులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి,చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి,రమేష్ మహారాజ్‌లు హాజరై ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

అద్వానీకి భారతరత్న రావడం గర్వకారణం

అభినందనలు తెలిపిన అడ్వకేట్ మోముల బసప్ప

నందిగామ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త బిజెపి అగ్రనేత రాజకీయ కురువృద్ధుడు మాజీ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధా నం చేయడం గర్వకారణమని బిజెపి నాయకులు ప్రముఖ అడ్వకెట్ మోములు బసప్ప అన్నారు. దేశపురోగతిలో ఆధునిక భారతావనిని తీర్చి దిద్దడంలో ఆయన కీలకపాత్ర పోషించారని కొనియాడారు.ప్రజసేవకు అంకితమైనది లెజెండరీ స్ట్రాంగ్ లీడర్ భారతరత్న అవార్డు గ్రహీత ఎల్‌కే అద్వానీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నేడు చేవెళ్లకు వేం నరేందర్‌రెడ్డి రాక

చేవెళ్ల,ఏప్రిల్ 01 ప్రభాతవార్త : నేడు చేవెళ్లకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడ్డి రానున్నట్లు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి తెలిపారు. ఈయన సోమవారం ఒక ప్రకటనలో తెలుపుతూ... నేడు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలో ఉన్న టువంటి భూత్ మెంబర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. కావున చేవెళ్ల మండల పరిదిలోని అన్ని గ్రామాల భూత్ ఏజెంట్ల, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాల ని తెలిపారు. ఈ సమావేశం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జీ వేం నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి,డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి పామెన భీంభరత్‌లు విచ్చేయుచున్నారని పేర్కొన్నారు.

రేపటి నుండి రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

పూడూరు,ఏప్రిల్ 1, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రం సమీ పంలో వెలసిన శ్రీ దామగుండం రామలిం గేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 3వతేదీ నుండి 7వ తేదీవరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.3వ తేదీ బుధవారం అఖండ దీపారాధన,ధ్వజారోహణము,4వ తేదీ గురువారం తెల్లవారు జామున అగ్ని గుండం,రుద్రాభిషేకం,శ్రీ పార్వతీ రామ లింగేశ్వర కళ్యాణోత్సవము,రాత్రి 10 గంటలకు రథోత్సవము కార్య క్రమాలు జరుగుతాయని వివరించారు.5వ తేదీ శుక్ర వారం సహస్ర బిల్వార్చన,రాత్రి దోపోత్సవం,6వ తేదీ శనివారం రుద్రాభిషేకం,సహస్ర పుష్పార్చన, 7వతేదీ ఆదివారం రుద్రాభిషేకం,చక్రతీర్థం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగు స్తాయని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమాలకు వికారా బాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలనుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సంపూర్ణమైన పోషకాలను అందిస్తుంది

శామిర్‌పేట ఏప్రిల్1,ప్రభాతవార్త : వేసవికాలం సందర్భంగా హైడ్రేషన్ సంపూర్ణమైన పోషకాలను తీసుకుంటూ ఉండటం అవసరమవుతుంది. ఏప్రిల్1 నుండి 7వరకు అమెజాన్ ఫ్రెష్ వారి సూపర్ వాల్యూ డేస్‌ను సద్వినియోగం చేసుకుని తాజా పండ్లు,కూరగాయలు, నిత్యావసరాలను, 45శాతం వరకు తగ్గింపుకు పొంది సీజన్ ప్రారంభించడని వెల్లడించింది.

ఎండిన పంటల రైతులను ఆదుకోండి

-రైతుభరోసా,2లక్షల రుణమాఫీ చేయాలి



.ఆర్‌డివోకు వినతిపత్రం అందిస్తున్న పట్టణ బిజెపి

హుస్నాబాద్,ఏప్రిల్1.ప్రభాతవార్త

ఒకవైపు ఎండలు మల మలమాడిపోయిన పంటలకు తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని హుస్నాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ ప్రభుత్వానికి తెలియచేస్తూ వినతిపత్రాన్ని హుస్నాబాద్ ఆర్‌డివోకు అందచేశారు.ఈ మేరకు రైతాంగాన్ని ఆదుకునేలా వారికి ఈ పరిహారంతో పాటు రైతుభరోసా,రుణమాఫీని అందిసూనత ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనవాస్‌తో పాటు కర్ణకం టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-రైతులకు అదనపు కలెక్టర్ మాధురి సూచన

కందిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి

కంది, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కందిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ మాధురి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2203 రూపాయలకు, కామన్ గ్రేడ్ ధాన్యం 2183 రూపాయలకు కొనుగోలు చేస్తారన్నారు. రైతులు తాము ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నష్టాలకు లోనుకాకూడదని సూచించారు. కార్యక్రమంలో డిసిఓ తుమ్మా ప్రసాద్, సూపరింటిండెంట్ ఇందిరా, ఇఎస్ఓ వనజాత, సిఈఓ శ్రీధర్‌రెడ్డి, రైతులు మోహన్‌రెడ్డి, దుర్గయ్య, వీరయ్య, కోటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవోదయకు ఎంపికైన విద్యార్థి మనీష్ రోహిత్

దుబ్బాక, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

2023 ,2024 సంవత్సరానికి గాను 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని లిటిల్ ఫ్లవర్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి మైసరి మనీష్ రోహిత్(హాల్.టి: 3472219) మంచి ర్యాంక్ సాధించి సీట్ పొందడం పట్ల పాఠశాల కరస్పాండేంట్ మిద్దె రమేష్, ప్రధానోపాధ్యాయుడు కడవెరుగు స్వామిలు విద్యార్థికి ప్రత్యేక అభినంధనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ విద్యార్థులందరు కష్టపడి బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెల్లి తల్లిదండ్

మాట్లాడుతున్న బీబీ పాటిల్

జహీరాబాద్ నియోజకవర్గంలో

బిజెపి జెండా ఎగరేస్తాం : బిబి పాటిల్

నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ గడ్డపై బిజేపీ జెండాను ఎగురవేయాలని జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బీబీపాటిల్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి కార్యకర్తల సమావేశం జీవన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పిఎం నరేంద్రమోడీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇచ్చి జహీరాబాద్ పార్లమెంట్ నుంచి భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి, సంగప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరికలు...

నారాయణఖేడ్ మండల పరిధిలోని పోతన్‌పల్ల గ్రామానికి చెందిన రాములుతోపాటు మరో 20 మంది కార్యకర్తలు బీబీపాటిల్ ఆధ్వర్యంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సురేశ్ శెట్కార్‌పై విమర్శలు చేయడం తగదు

-కాంగ్రెస్ నాయకులు

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మనూర్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త: ఓటమిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్‌పై నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి విమర్శలు చేయడంతగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్‌రావు, తాలుకా నాయకులు పోతుల సంగారెడ్డి హెచ్చరించారు. సోమవారం మనూర్‌లో వారు మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో సురేశ్‌శెట్కార్‌కు పార్టీ అధిష్టానం భి ఫాం కేటాయిస్తే డాక్టర్ సంజీవరెడ్డికి 5 కోట్లకు టికెట్లను అమ్ముకున్నాడని భూపాల్‌రెడ్డి విమర్శించడం సరికాదన్నారు. శాసనసభ ఎన్నికల్లో తను ఓడిపోయేందుకు సురేశ్‌శెట్కార్ వేచిన పావుపారిందని, అందుకు సురేశ్ కుమార్ శెట్కార్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఇబ్బందులు పెట్టాలన్న దురుద్దేశంతో ఆరోపణలు చేయడం తగదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సురేశ్‌శెట్కార్ భారీ మెజార్టీలో విజయం సాధించడం తథ్యమని వారు జ్యోషం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రూప్‌సింగ్ తదితరులు ఉన్నారు.

ఎసిపిని సన్మానించిన టీ బేస్ నాయకులు

ఏపీపీ సుభాష్ రాథోడ్‌ను సన్మానిస్తున్న టీ బేస్ నాయకులు

జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: సూర్యపేట నుంచి జహీరాబాద్ కోర్టుకు ఇటీవల బదిలీపై వచ్చిన మండలంలోని సేడియాగుట్ట తండాకు చెందిన సుభాష్‌రాథోడ్‌ను టీబేస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీ బేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరామ్‌రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చవాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హీరాలాల్ చవాన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జైసింగ్ చవాన్, మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు పెంట్యానాయక్, నాయకులు ధల్‌సింగ్ రాథోడ్ ఉన్నారు.

కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

ఝరాసంగంలో కొనసాగుతున్న ఉపాధి పనులు

ఝరాసంగం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పనులు చురుకుగా సాగుతున్నాయని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. ఉపాధి కూలీలు ఎండపట్ల తగు జాగ్రత్తలు వహిస్తూ పనులు చేసుకుంటున్నారని ఝరాసంగం ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, పెంటప్ప తెలిపారు. ఉపాధి కూలీలు ఎండ వేడిమి పట్ల తగు జాగ్రత్తలు తీసుకుంటూ పనులు నిర్వహిస్తున్నారు. మండలంలో ఉపాధి హామి పనులు కొనసాగుతుండటం పట్ల ప్రజల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

శాలిపేట, చెన్నాయిపల్లి గ్రామాల మధ్య కుదిరిన ఒప్పందం

నీటి విడుదలకు అంగీకారం

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 1,ప్రభాతవార్త: మూడు, నాలుగు రోజులుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు తెరపడింది. మండల పరిధిలోని శాలిపేట, చెన్నాయిపల్లి రైతుల మధ్య చెరువు నీటి విడుదల విషయంలో సమస్య నెలకొన్న విషయం తెలిసిందే. మూడు రోజులుగా అధికారులు శాలిపేట రైతులతో మాట్లాడగా వారు నల్లచెరువు నీటిని చెన్నాయిపల్లి రైతులకు విడుదల చేయడానికి సోమవారం అంగీకరించారు.చెరువు తూమువద్ద ఉన్న పోలాలు కోతకు వచ్చాయని ఆ పంటలకు ఎలాంటి నష్టం జరగకుండా టార్పాలిన్‌లను ఏర్పాటు చేసి నీటిని తీసుకెళ్లాలని రైతులకు సూచించారు. ఎక్కడా నీటిని వృధాగా పోనివ్వమని, ఎలాంటి నష్టం జరగకుండా చూసుకుంటామని చెన్నాయిపల్లి రైతులు తెలిపారు. అధికారులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించినందుకు చెన్నాయిపల్లి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరుగ్రామాల రైతులతో ఈఈ శ్రీనివాసరావు, తహసీల్దార్ మన్నన్, రామాయంపేట సీఐ వెంకట్, ఇరిగేషన్ ఏఈ ప్రదీప్, ఎస్ఐ నారాయణ గౌడ్, ఆర్ఐ చందులు సమస్యను పరిష్కరించారు.

నీటిని విడుదల చేస్తున్న అధికారులు

కార్యకర్తలు సైనికుల్లా పనిచేస్తే బిజెపి గెలుపు తథ్యం

జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెంకటరమణారెడ్డి

మాట్లాడుతున్న వెంకటరమణారెడ్డి

జోగిపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేస్తే బిజెపి జెండా ఎగరటం ఖాయమని ఆ పార్టీ జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్,కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం అందోలు లోని ఓ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన అందోలు నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన పార్లమెంటు సభ్యులు బి.బి.పాటిల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ హవా కొనసాగుతుందికదా అని కార్యకర్తలు కేవలం రోడ్‌షోలు, ర్యాలీలకు పరిమితమైతే గెలుపు అంత సులభం కాదని పేర్కొన్నారు. ఎంతమంది ఉన్నారనేది కాకుండా ఎంత కష్టపడుతున్నామనేది చాలా ముఖ్యమని, ప్రతి బిజెపి కార్యకర్తల మరో నలభైరోజులపాటు ఇంటింటికీ తిరిగి బిజెపికి ఓటువేసేలా వారిని ఆకర్షించాలని ఆయన సూచించారు. కార్యకర్తలు పార్టీకి అండ అని, వారు సమర్థవంతంగా పనిచేస్తే విజయం నల్లేరుమీద నడకే అవుతుందని అన్నారు. ముఖ్యంగా అందోలులో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నారని, ఆయనకు వచ్చిన మెజార్టీకన్నా కనీసం రెండు వందలైనా ఎక్కువ మెజార్టీ తీసుకువచ్చేలా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఇకపోతే రాష్ట్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అలాంటివారికి బిజెపి అభ్యర్థి గెలుపుతో బుద్ధిచెప్పాలన్నారు.

పార్లమెంటు సభ్యులు, బిజెపి జహీరాబాద్ నియోజవర్గ అభ్యర్థి బి.బి.పాటిల్ మాట్లాడుతూ నియోజవకర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన కార్యకర్తలు, నాయకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, నాయకులు అనంతరావు కులకర్ణి, అసెంబ్లీ ఇన్ ఛార్జ్ శేఖర్, జోగిపేట పట్టణ అధ్యక్షులు శివ శంకర్, నాయకులు ప్రభాత్, జగన్నాథం, శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

రైతు సమస్యలపై తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

బెజ్జంకి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : సోమవారం బిజెపి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు, రాష్ట్ర కార్యదర్శి బొమ్మ జయశ్రీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేక పంట సాగుకు ఇబ్బందులు ఏర్పడి రైతులు వరి పొలాలకు నిప్పంటించుకునే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో ఇటీవల వడగళ్ల వాన కురవడంతో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి క్వింటాలకు బోనస్ రూ. 500 అందించాలన్నారు. తాలు, తేమ, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంఘ రవి, బండిపెల్లి సత్యనారాయణ, కొత్తపేట రామచంద్రం,తూముల రమేష్, బొప్పరా అజయ్, వడ్లూరి శ్రీనివాస్, గంప రవికుమార్, శీలం వెంకటేశం, వేముల శంకర్, బండిపెల్లి నరేష్,ఎల్లంగౌడ్, పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడికి డాక్టరేట్

వడ్డెర సంఘం అధ్యక్షుడికి డాక్టరేట్ పట్టా అందచేస్తున్న భూపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: ఉమ్మడి మెదక్ జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు వరికుప్పల లింగయ్యను భారతీ నగర్ డివిజన్ కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రొటోం చైర్మన్ వి భూపాల్‌రెడ్డి సోమవారం డాక్టరేట్ పట్టాను అందించి అభినందించారు. గ్లోబల్ హుమన్ పీస్ యూనివర్సిటీ లింగయ్య సేవలను గుర్తించి డాక్టరేట్ పట్టాను అందించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టాను అందుకునన లింగయ్యను పలువురు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వి ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కుమార్‌గౌడ్, జగన్నాథ్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు నరసింహ, కుత్బుద్దీన్ తదితరులు పాల్గొని లింగయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

పుస్తెలు, మెట్టెలు అందజేత

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 1,ప్రభాతవార్త: మండల పరిధి మల్లుపల్లి గ్రామానికి చెందిన చౌదరిపల్లి యాదగిరి,సుశీల కుమార్తె విజయ వివాహం సోమవారం జరుగగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు పుస్తెలు, మెట్టెలను పంపగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, వడ్డె ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని సంఘటితపరిచే శక్తి ఉపాధ్యాయునిదే

-శ్రీవిద్యాధరి క్షేత్ర అధ్యక్షుడు దాచేపల్లి వెంకటకృష్ణారావు

వర్గల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, ఉన్నతమైనదని, సమాజాన్ని సంఘటితపరిచే శక్తి కూడా వారికే ఉంటుందని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర అధ్యక్షులు దాచేపల్లి వెంకటకృష్ణారావు, మాజీ సర్పంచ్ నిమ్మ రంగారెడ్డి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలీఅహ్మద్, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసిసోయేట్ అధ్యక్షుడు ఖరీమొద్దీన్‌లు పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం నెంటూర్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నూక లింగమూర్తి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే గురువులు అంకితభావం, క్రమశిక్షణతో కూడిన చక్కని విద్యను అందిస్తుండగా, అవకాశాలు సద్వినియోగం చేసుకుంటున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు పొందుతున్నట్లు చెప్పారు. అలాగే సామాజిక స్పృహ కలిగిన గురువులు విద్యార్థులను తీర్చిదిద్దుతుండగా, వృత్తి అనుభవాన్ని పదవి విరమణ పొందుతున్న నూక లింగమూర్తి ఇతరులకు పంచాలని కోరారు. ముఖ్యంగా ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో సంఘజీవి కాగా, సమాజంలోని కట్టుబాట్లకు లోబడి పనిచేస్తూ విద్యార్థులను చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. అయితే ఆధ్యాత్మికత, సేవాభావం, దాతృత్వం కలిగిన నూక లింగమూర్తి దంపతులకు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం కనకరాజు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయ సంఘాల నేతలు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పర్వతం నర్సయ్య, చంద్రారెడ్డి, మల్లికార్జున్, యాదగిరి, రాములు, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, ఎంపిటిసి షాదుల్లాగౌడ్, తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గుప్త, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్‌లు కొండల్‌గౌడ్, రమేష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు నూక లింగమూర్తి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం



వరి కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఆర్‌డిఏ అధికారి

వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-డిఆర్‌డిఏ అదనపు పిడి సరస్వతి

పాపన్నపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ అదనపు పిడి సరస్వతి సూచించారు. సోమవారం మండల పరిధిలోని శానయపల్లి, గాజులగూడెం, నామాపూర్, నర్సింగి, ఆర్కెల గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు పిడి సరస్వతి ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యంను మధ్య దళారులకు అమ్ముకుని ఆర్థికంగా నస్టాలకు గురికావద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా డిపిఓ మోహన్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన మాజీ ఎంపిటిసి

బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరుతున్న గడిపెద్దాపూర్ మజీ ఎంపిటిసి

అల్లాదుర్గం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండలంలోని గడిపెద్దాపూర్ బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి సభ్యురాలు గురుకుల నరసమ్మ, జి వసంత, ఈ సంతోష్, ఈ లక్ష్మిలు అనుచరులతో (50 మంది)తో సోమవారం భారతీయ జనతా పార్టీ జహీరాబాద్ ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి ఎంపి బిబిపాటిల్ పార్టీ ఖండువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. సోమవారం జోగిపేటలో నిర్వహించిన అందోల్ నియోజవర్గ బిజెపి కార్యకర్తల విస్తృత సమావేశం అనంతరం బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిపోయారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు జి యాదగిరి, నాయకులు సాయిలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను దళారులకు విక్రయించి నష్టపోవద్దు : డిఎవో

చాట్లపల్లిలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిఏఓ శివప్రసాద్

జగదేవ్‌పూర్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త): ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు దళారులకు విక్రయించి నష్టపోవద్దని జిల్లా వ్యవసాయాధికారి, జగదేవ్‌పూర్ మండల ప్రత్యేకాధికారి కె.శివప్రసాద్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ స్థానిక ఎంపిడిఓ యాదగిరి, తహసీల్దార్ కృష్ణమోహన్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో యాసంగి పంట కాలంలో 10,303 ఎకరాలలో రైతులు వరి సాగు చేయడం జరిగిందని తెలిపారు. మరో 15 రోజుల్లో పంట చేతికి వస్తుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులు నష్టపోకుండా ఉంటారని తెలిపారు. మండలంలో మొత్తం 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందులో మూడు ఐకెపి సెంటర్ల ద్వారా, 12 పిఎసిఎస్ సంఘాల ద్వారా ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. ఏప్రిల్ 11 నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, వరి మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2,203 పొందవచ్చని, ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీఅధికారి శ్రీనివాస్‌వర్మ, మండల వ్యవసాయాధికారి యు.వసంత రావు, ఏపిఓ ఆనంద్, ఆర్ఐ నాగరాజు, వ్యవసాయ విస్తరణాధికారులు కృష్ణమూర్తి, ఖలీల్, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, ఐకెపి సిఏ సుదర్శన్, విఓఏలు వరిమడ్ల కళ్యాణి, గడ్డం రేణుక, రైతులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన సురేశ్‌శెట్కార్

మనూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండలంలోని మోర్గి రగామానికి చెందిన టిపిసిసి సభ్యులు, మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్యస్వామి మనవరాలి నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎంపి, జహీరాబాద్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శంకరయ్యస్వామికి శుభాకాంక్షలు తెలిపారు. అభినందించారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్య స్వామి, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్‌సింగ్, నాయకులు సంగారెడ్డి పోతుల, వీర్‌శెట్టి, మల్లికార్జున్ పాటిల్, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

పోతంశెట్టిపల్లిలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టను విజయవంతం చేయండి : ముదిరాజ్ సంఘం సభ్యులు

కొల్చారం, ఏప్రిల్1 ప్రభాతవార్త : కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో ఈ నెల 20 నుండి 22 వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. సోమవారం ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డికి అందజేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుముదిరాజ్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వానపత్రికను ఇచ్చారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రంగంపేట పీఠాధిపతులు మాధవానంద సరస్వతి స్వామి హాజరుకానున్నారని, స్వామి వారి ప్రత్యక్ష అనుగ్రహంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోమం, యజ్ఞనం, బోనాల ఊరేగింపు, అమ్మవారికి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు మూడు రోజులపాటు నిర్వహిస్తామని, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు.

రేషన్‌కార్డులో తొలిగించిన పేరును నమోదు చేయాలి

నిజాంపేట (ఖేడ్), ఏప్రిల్ 1 ప్రభాతవార్త: నిజాంపేట మండల పరిధిలోని ర్యాలమడుగుగ్రామానికి చెందిన కమ్మరి సుశీలమ్మ భర్త నర్సయ్యకు చెందిన రేషన్‌కార్డులో తన పేరును తొలగించారని ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కమ్మరి సుశీలమ్మ భర్త నర్సయ్య రేషన్‌కార్డు నెం. 369340191435. మార్చి నెలకు సంబంధించిన రేషన్ సరకులు తీసుకెళ్లడానికి వెళితే రేషన్ డీలరు నీ పేరు రేషన్ కార్డు నుంచి తొలగించబడిందని సమాధానం ఇచ్చారు. నారాయణఖేడ్ ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి రేషన్‌కార్డులో పేరు నమోదు చేయించుకోవాలని సూచించడంతో ఆమె ఆర్డీఓ కార్యాలయానికి వచ్చి న్యాయం చేయాలని అధికారులను వేడుకోంది. రెవెన్యూ అధికారులు స్పందించి విచారణ జరిపి న్యాయం చేయాలని ఆమె అధికారులకు వేడుకుంది.

బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మరు

సేవా దళ్ దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు రాములుగౌడ్

తొగుట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త : బిఆర్ఎస్, బిజెపిలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని దుబ్బాక నియోజకవర్గ సేవా దళ్ అధ్యక్షులు తిమ్మకపల్లి మాజీ సర్పంచ్ మదాస్ రాములుగౌడ్ అన్నారు. సోమవారం అయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీనీ సిఎం రేవంత్‌రెడ్డి అమలుచేసి తీరుతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే 5 గ్యారెంటీలు అమలు చేశారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ పేదలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మెదక్ ఎంపి అభ్యర్థిగా నీలం మధును ఎంపిక చేశారని తెలిపారు. మెదక్ పార్లమెంటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు విజయం ఖాయమన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

నంగునూర్/సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త : రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలని ఎపిఎం ఆంజనేయులు అన్నారు. సోమవారం రాజగోపాల్‌పేట, ముండ్రాయి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపొవద్దన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 అందించడం జరుగుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో గీత, ఏఈవో అశోక్, వివో లీడర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట అర్బన్ మండలంలో...

సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మందపల్లిలో సోమవారం ఎంపిడిఓ మార్టిన్ లూథర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిబం ధనల ప్రకారం తేమ శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిఓ శ్రీనివాసరావు, ఎపిఎం చంద్రం, మాజీ సర్పంచ్ రాజయ్య పాల్గొన్నారు.

ముగిసిన మల్లన్న జాతర ఉత్సవాలు

రామచంద్రాపురం, ఏప్రిల్ 1, ప్రభాతవార్త: మండలంలోని మందుమూలలో భ్రమరాంబ మల్లికార్జున్‌స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి, జాతర ఉత్సవాల్లో భాగంగా మల్లన్న కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఘట్టం ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్ర